For Internal Circulation Only

# నన్నయ వాణి

An in-house Weekly Newsletter

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం, రాజమహేంద్రవరం - ఆంధ్రప్రదేశ్

Accredited by NAAC with 'B+' Grade, ISO 9001 : 2015 & AICTE Certified

www.aknu.edu.in
nannayavani@aknu.edu.in
nannayanewstv
Adikavi Nannaya University
9701293231

గౌరవ సంపాదకులు
ఆచార్య కె.పద్మరాజు
ఉపకులపతి


ప్రధాన సంపాదకులు
ఆచార్య తుపాకుల అశోక్
కుల సచివులు

సంపాదకులు
డా.తలారి వాసు
సహాయాచార్య
తెలుగు శాఖ

పువ్వల ఆనంద్
ప్రజా సంబంధాల అధికారి
కోఆర్డినేటర్, మీడియా సెల్

సంపుటి : 3 | సంచిక : 43 | 24-07-2023 | పుటలు : 4

## మంచిమాట




నిన్ను-నీ తోటివాడ్ని ప్రశ్నించు!
అదే- మనిషి ప్రతిభకి చిహ్నం!!

## సృజనాత్మక ఆలోచనలే కీలకం





సృజనాత్మక ఆలోచనలే విద్యార్థుల ఉన్నతికి బాటలు వేస్తాయని విసి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. భీమవరం ఆదిత్య కళాశాలలో శనివారం నిర్వహించిన ఎఛీవర్స్ డే కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సమాజ హితమైన మంచి ఆలోచనలను విద్యార్థులు కలిగి ఉండాలన్నారు. విద్యార్థులు విద్యతోపాటు ఉద్యోగ ఉపాధి నైపుణ్యాలను సంపాదించుకొని ఉన్నత స్థానాల్లో స్థిరపడాలన్నారు. ఎంత ఎదిగినా కన్న తల్లిదండ్రులను, పెరిగిన ప్రాంతాన్ని, విద్య నేర్పిన గురువులను మరవకూడదన్నారు.అనంతరం వీసీని సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ డా.సుగుణ, డా. సత్యనారాయణ, ఆర్. నాగేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.

## అందరూ ఎబిసి ఐడీలను క్రియేట్ చేయండి

### - ఆన్లైన్ అవగాహన సదస్సులో వీసీ ఆచార్య కె. పద్మరాజు



సమావేశంలో మాట్లాడుతున్న వీసీ ఆచార్య కె.పద్మరాజు

యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఆదేశాల ప్రకారం విద్యార్థులందరూ అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్(ఎబిసి) ఐడి ని క్రియేట్ చేయడం తప్పనిసరని వీసీ ఆచార్య కె.పద్మరాజు అన్నారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. శుక్రవారం ఆన్లైన్ లో జరిగిన ఈ సమావేశంలో విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలల ప్రిన్సిపాల్స్, సెక్రటరీలు మరియు కరస్పాండెంట్లు హాజరయ్యారు. ఈ సమావేశంలో వీసీ ఆచార్య కె. పద్మరాజు మాట్లాడుతూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్(యూజీసీ) ఆదేశాల ప్రకారం విద్యార్థులందరూ అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్(ఎబిసి) ఐడి ని క్రియేట్ చేయడం తప్పనిసరని తెలియజేసారు. విద్యార్థులకు అకడమిక్ ఖాతాదారులుగా ఎబిసి క్రెడిట్ వెరిఫికేషన్, క్రెడిట్ అక్యుములేషన్, క్రెడిట్ ట్రాన్స్ఫర్ లేదా రిడెంప్షన్ మరియు అకడమిక్ అవార్డుల ప్రామాణీకరణతో సహా పలు రకాల సేవలను అందిస్తుందని తెలియజేసారు. యూజీసీ ఆదేశాల మేరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయ అనుబంధ కళాశాలలు అన్ని ఎబిసి ఐడి లను క్రియేట్ చేయాలని సూచించారు. రిసోర్స్ పర్సన్ నేషనల్ అకడమిక్ డిపోజిటరి - అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ జోనల్ కోఆర్డినేటర్ రవి పాండే మాట్లాడుతూ డిజి లాకర్ ద్వారా డాక్యుమెంట్స్ ను ఆన్లైన్ లో ఏ విధంగా భద్రపరచుకోవచ్చు, అధికారికంగా ఏ విధంగా ఉపయోగించుకోవచ్చనే విషయాలను తెలియజేసారు. విశ్వవిద్యాలయాలు, కళాశాలలు ఎక్కువ మంది విద్యార్థులకు ఒకేసారి ఎబిసి ఐడీలు క్రియేట్ చేయడం, విద్యార్థులకు వ్యక్తిగత ఐడిలను ఎబిసి పోర్టల్ ద్వారా క్రియేట్ చేయడం గురించి వివరించారు. అలాగే విద్యాసంస్థల విద్యార్థులు సాధించిన క్రెడిట్ లను ఏ విధంగా ఎబిసి బ్యాంక్ లోనికి అప్ లోడ్ చేయాలో తెలియజేసారు. విద్యార్థులకు మల్టిపుల్ ఎంట్రీ, మల్టిపుల్ ఎగ్జిట్ ఉంటుందన్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ 2020లో పెర్కొన్నట్లుగా, అకమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్(ఎబిసి) అనేది పాఠ్యప్రణాళిక ఫ్రేమ్ వర్క్ యొక్క సౌలభ్యాన్ని ప్రోత్సహించడానికి మరియు తగిన క్రెడిట్ ట్రాన్స్ఫర్ మెకానిజంతో విద్యార్థుల అకడమిక్ మొబిలిటీని అందించడానికి జాతీయ స్థాయి సదుపాయం కలదన్నారు. సంస్థ పరంగా, నేషనల్ అకమిక్ డిపాజిటరీ(ఎన్.ఎ.డి) తరహాలో అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ స్థాపించబడిందన్నారు. 2021-22 విద్యా సంవత్సరంలో లేదా ఆ తరువాత పొందిన క్రెడిట్ లు అకడమిక్ బ్యాంక్ ఆఫ్ క్రెడిట్స్ ద్వారా క్రెడిట్ సేకరణకు అర్హులన్నారు. ఎబిసి లో మల్టిపుల్ ఎంట్రి, మల్టిపుల్ ఎగ్జిట్, కరికులం ఫ్రేమ్ వర్క్ యొక్క అవశ్యకత, అకడమిక్ ప్రయోజనల కోసం బ్యాంక్, సంస్థాగత నిర్మాణం, క్రెడిట్ కోర్స్ పత్రాలు వంటి ముఖ్య లక్షణాలను వివరించారు.

డిజిలాకర్ ద్వారా ఎబిసి ఐడి ని ఎలా క్రియోట్ చేయాలో పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేసారు. అనంతరం ఆయా కళాశాలల సందేహాలను నివృత్తి చేసారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి. అశోక్, విశ్వవిద్యాలయ అధికారులు ఆచార్య కె.శ్రీరమేష్, డా.ఎ.మట్టారెడ్డి, డా.డి.కళ్యాణి, డా.డి.లత, సీఈ ఎస్.లింగారెడ్డి, ఎ.వి.ఎం. జ్యోతి, ఎం.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ఏదైనా సాధించగలశక్తి యువత సొంతం

### - వై ఎన్ కళాశాల స్నాతకోత్సవంలో వీసీ పద్మరాజు





ఏదైనా ఉన్నతలక్ష్యం నిర్దేశించుకుని దానిని సాధించగలశక్తి యువతకు ఉందని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజు అన్నారు. నరసాపురం శ్రీవైఎన్ కళాశాల 13వ స్నాతకోత్సవానికి వీసీ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం సూచించినట్లు ఉన్నతమైన భవిష్యత్తు కోసం కలలు కని వాటిని నెరవేర్చుకోవాలన్నారు.

ఈ సందర్భంగా కళాశాల ఎక్స్ అఫీషియో ప్రెసిడెంట్, సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజ మాట్లాడుతూ విద్యార్థులు ఉద్యోగ, వ్యాపార నిర్వహణ నైపుణ్యాలను పెంపొందించుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని సూచించారు. ఈ సందర్భంగా సుమారు 900మంది డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులకు పట్టాలు అందించారు. అనంతరం కళాశాల వార్షిక సంచికను ఆవిష్కరించారు. ఉపకులపతి, సబ్ కలెక్టర్ కు కళాశాల తరఫున ఆత్మీయ సత్కారం చేశారు. ఆయా కార్యక్రమాల్లో సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ చినమిల్లి సత్యనారాయణరావు, కళాశాల కోశాధికారి పోలిశెట్టి శ్రీరఘురామారావు,జీవీకే రామారావు, ప్రిన్సిపల్ ఏపీవీ అప్పారావు,డీఎన్ డా.గంధం శ్రీరామకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ చింతపల్లి కనకారావు తదితరులు పాల్గొన్నారు.




## నన్నయకు నాక్ అధికారిక సర్టిఫికెట్టు



నాక్ అధికారిక సర్టిఫికెట్ ఆవిష్కరించిన వీసీ పద్మరాజు

ఆదికవి నన్నయ యూనివర్సిటీకి నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిటేషన్ కౌన్సిల్ (NAAC) కార్యాలయం నుండి అధికారిక సర్టిఫికెట్ వచ్చిందని వీసీ ఆచార్య కె. పద్మరాజు తెలిపారు. శుక్రవారం యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో వీసీ ఆచార్య కె.పద్మరాజు నాక్ సర్టిఫికెట్టును ఆవిష్కరించి వివరాలను తెలియజేసారు. ఆదికవి నన్నయ యూనివర్సిటీకి నాక్ బి ప్లస్ గ్రేడ్ అందిస్తూ అధికారిక సర్టిఫికెట్ ను నాక్ కార్యాలయం నుండి పంపించారని అన్నారు. విశ్వవిద్యాలయానికి తొలిసారిగా నాక్ బి ప్లస్ గ్రేడ్ వచ్చిందని, ఇంకా మంచి గ్రేడ్ వచ్చేందుకు నేటి నుండి అధికారులు, సిబ్బంది కృషి చేయాలన్నారు. నాక్ లో మంచి గ్రేడ్ సాధించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని విశ్వవిద్యాలయ అధికారులకు సూచించారు. నన్నయ నాక్ కమిటీలో పనిచేసిన రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, సమన్వయకర్త ఆచార్య కె.శ్రీరమేష్, కార్యనిర్వాహక సమన్వయకర్త డా.కె.వి.స్వామి, సలహాదారు ఆచార్య పి.సురేష్ వర్మ, ఐక్యుఏసి ఫ్యాకల్టీ అసోసియేట్ డా.మురళీమోహన్ మరియు స్వీయ అంచనా నివేదికలోని ఏడు అంశాల నివేదిక తయారీ కమిటీ సభ్యులను అభినందించారు. ఏడు క్రైటీరియాలలో మొదటి క్రైటీరియాలో డా.డి.జ్యోతిర్మయి, డా.బి.వి.వి.బాలకృష్ణ, డా.పి.రాజశేఖర్, రెండవది డా.ఎం.కమలకుమారి, డా.కె.ఎస్.పీటర్, డా.ఎ.ఎస్.పద్మవల్లి, మూడవదానిలో డా.కె.రమణేశ్వరి, డా.ఎన్.వి.వి.ఎస్.నారాయణ, డా.ఐ.జె.ఎన్.పద్మావతి, నాలుగు డా.వి.పెర్సిస్, డా.కె.సతీష్ కుమార్, డా.అనితాకుమారి, డా.ఎ.విజయదుర్గ, ఐదులో డా.బి.జగన్మోహనరెడ్డి, డా.ఎన్.సజనారాజ్, డా.ఎం.రమేష్, ఆర్.సాంబశివరావు, ఆరులో డా.ఎ.మట్టారెడ్డి, డా.ఎం.గోపాలకృష్ణ, డా.ఎల్.సుజాత, ఏడవ క్రైటిరియాలో డా.పి.విజయనిర్మల, డా.జి.అప్పారావు, ఎ.ఎం.శిరీష పనిచేసారని అభినందనలు తెలియజేసారు.

# సంపాదకీయం



## శ్రీరమణ

*(1952 సెప్టెంబర్ 21 - 2023 జూలై 19)*

పత్రికారచనలో ప్రమాణాలు పాటించిన మహానుభావులు శ్రీరమణ. తెలుగువారి ప్రముఖకథా రచయిత, మంచిపాత్రికేయులు, గొప్పసాహితీవేత్త.

చమత్కారం ఆయన రచనల్లో విశిష్టత. శ్రీరమణ బంగారుమురుగు, మిథునం కథలు తెలుగులో అజరామరంగా నిలుస్తాయి.
శ్రీఛానల్, హాస్యజ్యోతి కలకాలం నవ్విస్తాయి.వారి పేరడీలు ఎప్పటికీ మర్చిపోలేం.ముళ్ళపూడి వెంకటరమణ తర్వాత మళ్లీ అంత హాస్యాన్ని గంభీరంగా మేళవించిసృష్టించిందిఆయనే.

శ్రీరమణగారి మిథునం కథను ఎస్పీబాలసుబ్రమణ్యం,లక్ష్మి పాత్రలుగా తనికెళ్ల భరణి తెరకెక్కించారు. తెలుగు ప్రేక్షకులకు చాలా ఆనందాన్ని కలిగించిన సినిమా అది.

"పత్రిక" మాసపత్రికలో మానవ సంబంధాల గురించిన సంపాదకీయాలు, ఆంధ్రజ్యోతి నవ్య వారపత్రికలో మొదటిపేజీ పేరుతోరాసినసంపాదకీయాలు పాఠకులకు ఎప్పుడు గుర్తుండి
పోతాయి.మొగలిరేకులు హాస్యవ్యంగ్య రచన.
ఆ చమక్కులు,ఎత్తిపొడుపులు ఒకంతట మర్చిపోలేం.కొన్ని మనమీదే అనిపించి భుజాలు తడుముకునేలా చేస్తాయి. సమాజాన్ని చాలా బాగా స్కానింగ్ చేసి రచనలు చేసిన రచయిత శ్రీరమణ.

"ప్రతి పురుషునికి బొమ్మ,బొరుసు ఉంటాయి.ఒకటి భార్యలకు తెలిసింది. రెండవది భార్యలకు తెలియదనివీళ్లనుకునేది"-
అంటారు.డాక్టర్ ని "సిరంజీవి" అని జ్వాలాముఖిని "పొగత్రాగే ప్రతివాదు" అని నర్సరీ స్కూల్ అంటే "పిల్లలకు జలుబు సంక్రమించేచోటు"అని... ఇటువంటి చమత్కారాలెన్నో రాశారు. ఒక వ్యక్తి "మా బంధువు మరణించాడు మీ పేపర్లోవేయాలిఎంతవుద్ది?"అని అడిగాడు.ఎడిటర్ అంగుళానికి ఐదు రూపాయలన్నాడు. దానికి అవతలవ్యక్తి అమ్మో!ఆయన ఆరడుగుల మనిషి చాలా అయిపోద్దన్నాడు" ఇటువంటి సరదాల్ని కోకొల్లలుగా రాశారు.

శ్రీరమణ డాంబికాలులేని సాదాసీదామనిషి.ఆయన అసలు పేరు కామరాజు రామారావు.కానీ తెలుగు ప్రజలకు,పాఠకులకు శ్రీరమణగా, వ్యంగ్యవ్యాస రచయితగానే పరిచయం.హాస్య రచన విభాగంలో తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారాన్నిచ్చి గౌరవించింది.

"నవ్వులో శివుడున్నాడురా" అన్నారు మల్లాది రామకృష్ణశాస్త్రి ఒక కథలో. ఆ మాట తీసుకుని శ్రీరమణ ఆమధ్య ఓపుస్తకం కూడా రాశారు. ఇటీవల కాలంలో వారి రచనలన్నీ ప్రిజమ్,వివిఐటి సంస్థల ద్వారా పునర్ముద్రణ పొంది తెలుగు పాఠకలోకాన్ని అలరిస్తున్నాయి.

రచయితలు,కవులు,రచనలు తెలుగు మాస్టార్లకు,తెలుగు విభాగాలకు చెందిన అంశాలు మాత్రమేకాదు.సమాజంలో ప్రతి మనిషికి సంబంధించిన అంశాలు. సమాజ గతిని మార్చటానికి, సమాజంలో లోటుపాట్లను చర్చించి సరిచేయటానికి సాహిత్యసృష్టి జరుగుతూ ఉంటుంది.ఎందుకంటే సాహిత్యం సమాజంలో లోలోపల ప్రవహించే సరస్వతీ జీవశక్తి.సాహిత్యం ప్రచార సాధనం కాదు.ఒక కరపత్రం. కవులు,రచయితలు సమాజానికి చెందిన బాధ్యతాయుతమైన వ్యక్తులు. వారి నిష్క్రమణం సమాజానికి తీరనిలోటు.

*గొప్ప పాత్రికేయులైన శ్రీరమణ గారికిదే నన్నయవాణి స్మృత్యంజలి!*

# కెల్లా శ్రీనివాసరావు మృతికి సంతాపం



శ్రీనివాసరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న వీసీ పద్మరాజు



కెల్లా శ్రీనివాసరావు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో రోజువారి డ్రైవర్ గా పని చేస్తున్న కెల్లా శ్రీనివాసరావు ఈ నెల 16వ తేది సాయంత్రం ప్రమాదవశాత్తు మృతి చెందారు. యూనివర్సిటీ సెమినార్ హాల్ లో బుధవారం శ్రీనివాసరావు మృతిపై సంతాపసభను నిర్వహించారు. వీసీ ఆచార్య కె.పద్మరాజు మరియు విశ్వవిద్యాలయ సిబ్బంది శ్రీనివాసరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ కెల్లా శ్రీనివాసరావు ఎంతో నిబద్ధతతో పని చేసేవారని అన్నారు. సాఫీగా సాగే జీవితం అర్ధంతరంగా ఆగిపోవడం కుటుంబానికి తీరని లోటని, అతని ఆత్మకు శాంతి చేకూరాలని సంతాపాన్ని తెలిపారు. శ్రీనివాసరావు కుటుంబానికి విశ్వవిద్యాలయ సిబ్బంది అందరూ అండగా నిలవాలని సూచించారు. ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య కె.శ్రీరమేష్, సీఈ ఎస్.లింగారెడ్డి, డా.బి.రామ్ గోపాల్ మరియు సిబ్బంది శ్రీనివాసరావు మృతికి సంతాపాన్ని తెలియజేసి, అతనితో ఉన్న అనుభవాలని పంచుకున్నారు. అనంతరం శ్రీనివాసరావు ఆత్మకు శాంతి చేకూరాలని రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మారేడుమిల్లిలో పర్యటించిన నన్నయ విద్యార్థులు



ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం జువాలజీ మరియు ఆక్వాకల్చర్ విద్యార్థులు తూర్పుగోదావరి జిల్లా మారేడుమిల్లి అటవీ ప్రాంతంలో జీవవైవిధ్యం మరియు పరిరక్షణను అన్వేషించారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి ఉత్సాహభరితమైన విద్యార్థుల బృందం, అధ్యాపక సభ్యులతో పాటు, జువాలజీ విభాగాధిపతి డా. పి. విజయ నిర్మల, ఆక్వాకల్చర్ విభాగాధిపతి డా.కె.రమణేశ్వరి, డా.కె.సతీష్ కుమార్ మారేడుమిల్లిలోని నిర్మలమైన అటవీ ప్రాంతానికి విద్యాపరమైన యాత్రను నిర్వహించారు. ఈ యాత్రకు జువాలజీ మరియు ఆక్వాకల్చర్ రెండు విభాగాలు నాయకత్వం వహిస్తున్నాయి. అడవుల విలువ మరియు భూమిపై ఉన్న గొప్ప జీవవైవిధ్యాన్ని పరిరక్షించడంలో అడవులు పోషించే పాత్ర గురించి విద్యార్థుల అవగాహనను పెంపొందించడం లక్ష్యంగా యాత్ర సాగిందని డా.పి.విజయనిర్మల తెలిపారు. డి.ఎఫ్.ఓ. జి.జి.నరెంధరన్ ఐ.ఎఫ్.ఎస్, డాక్టర్ ఎస్.ఎ.కె.ఆజాద్ లు సహకారాన్ని అందించారని చెప్పారు. ఈ యాత్ర విద్యార్థులకు అటవీ జీవితాన్ని పరిచయం చేసిందని, విభిన్న జంతుజాలం ??మరియు వృక్షజాలం గురించి తెలుసుకున్నారన్నారు. ఫారెస్ట్ రేంజ్ అధికారి, అటవీ సిబ్బందితో కలిసి మంత్రముగ్ధులను చేసే జంగిల్ స్టార్ రిసార్ట్ ట్రయిల్లో ట్రెక్కింగ్ చేసే అద్భుతమైన అవకాశం విద్యార్థులకు లభించిందన్నారు. ఈ ప్రాంతంలో నీటి సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు దోహదపడే భూపతిపాలెం రిజర్వాయర్ ప్రాజెక్టును కూడా విద్యార్థులు సందర్శించారన్నారు. నీటి స్థిరమైన నిర్వహణ పద్ధతులు మరియు చుట్టుపక్కల పర్యావరణ వ్యవస్థపై వాటి ప్రభావాలను బాగా అర్థం చేసుకోవడానికి రిజర్వాయర్ విద్యార్థులకు సహాయపడిందన్నారు.

# 'ఆదివాసి ప్రాంతాల్లో వర్చువల్ బోధన సవాళ్లు' పుస్తకాన్ని ఆవిష్కరించి వీసీ




ఆదివాసీ ప్రాంతాల్లో వర్చువల్ బోధనా సవాళ్లు అనే పుస్తకాన్ని వీసీ ఆచార్య కె.పద్మరాజు ఆవిష్కరించారు.యూనివర్సిటీ వీసీ కార్యాలయంలో పుస్తకాన్ని ఆవిష్కరించిన వీసీ వివరాలు తెలియజేశారు. ఆదివాసీ ప్రాంతాల్లో వర్చువల్ బోధనా సవాళ్లు అనే అంశంపై నన్నయ విశ్వవిద్యాలయం విద్యా కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ అంతర్జాల సదస్సులోని పరిశోధన పత్రాలతో ఈ గ్రంథాన్ని ముద్రించారన్నారు. సదస్సు చైర్మన్ డా.కె.సుబ్బారావు, కన్వీనర్, గ్రంథకర్త డా.ఆర్.ఎస్. వరహాలదొరలను వీసీ అభినందించారు. ఈ సదస్సులో సుమారు 900 మంది హాజరై తమ అనుభవాలను, పరిశోధనా పత్రాలను సమర్పించారని, 19 దేశాల ప్రతినిధులు హాజరయ్యారని చెప్పారు.ఆదివాసి ప్రాంతాలలో ఆన్లైన్ విద్యను మెరుగుపరిచే విధానాలు, సమస్యలను అధిగమించడం వంటి విషయాలను ఈ గ్రంథంలో పొందుపరిచారని తెలిపారు. ఆదివాసి ప్రాంతాల్లో పనిచేసే ఉపాధ్యాయులకు ఆన్లైన్ బోధనా పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ఈ పుస్తకం ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య టి.అశోక్, డీన్ డా.ఎన్. ఉదయభాస్కర్, ప్రిన్సిపాల్ డా. కె. సుబ్బారావు, కన్వీనర్ డా.ఆర్.ఎస్. వరహాలదొర, కోర్స్ కోఆర్డినేటర్ డా. వి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.







# ఎఎన్‌యుఆర్ డిపార్ట్మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఫ్రెషర్స్ పార్టీ అండ్ ఫేర్వెల్ పార్టీ సెలబ్రేషన్స్



## జాషువాకు అక్షరాంజలి

**పద్మభూషణ్ గుర్రం జాషువ**

**(జూలై 24 వర్ధంతి)**

తెలుగు కవుల కవితాభారతి
వెలుగునింపిన రచనా సంస్కృతి
సాహితీప్రియుల మనో స్రవంతి
శారదాదేవికిదే నీరాజనా క్రాంతి!!

నవయుగ కవితా రథసారధి
నిమ్నజాతుల ప్రగతికి వారధి
ఖండ కావ్యాల రచనా పెన్నిధి
గురుతుగ నిలిచే జాషువా సన్నిధి!

పేదరికం కులమతాల భేదం
ఎదిరించే శక్తి అతని వేదం
మరువలేని సాహితీ సుగంధం
మానవతా విలువల సంబంధం!!

పిరదౌసి, గబ్బిలం కావ్యాలు
కవితా రస మాధుర్యాలు
తిరుగులేని జన జీవన
ప్రదర్శితా సౌందర్యాలు!!

సమసమాజ నిర్మాణ ప్రగతి
సాధించాలన్నదే జాషువా ఆర్తి
అదే మనకందిన సుకృతి
జాషువాకిదే అక్షరహారతి!

**- ఆళ్ల నాగేశ్వరరావు, తెనాలి.**

**??3 వ పేజీ ప్రక్కకు నిలువుగా బాక్స్ ఐటమ్**

# జె.ఎన్.టి.యు.కె ఇంజనీరింగ్ ల్యాబ్స్‌ను విజిట్ చేసిన అధ్యాపకులు




జె.ఎన్.టి.యు.కె. ఇంజనీరింగ్ ల్యాబ్స్ ను ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ విభాగాధిపతులు ఈసీఈ బి.సుధాకిరణ్, ఈఐఈ డా.శ్రీనివాసరావు, మెకానికల్ బి.లక్ష్మీ, సివిల్ శ్రీవర్మలు విజిట్ చేసారు.క్లస్టర్ యూనివర్సిటీ ప్రోగ్రాం లో భాగంగా వీసీ ఆచార్య కె.పద్మరాజు ఆదేశాల మేరకు జె.ఎన్.టి.యు.కె. ఇంజనీరింగ్ ల్యాబ్స్ ను నన్నయ అధ్యాపకులు పరిశీలించారు. జె.ఎన్.టి.యు.కె. క్లస్టర్ యూనివర్సిటీ కోఆర్డినేటర్ ఆచార్య మోహనరావు, కాలేజీ ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.హెచ్.ఎం.కృష్ణ ప్రసాద్ లు ఎలక్ట్రానిక్, సివిల్, మెకానికల్ మరియు ఇన్స్ట్రుమెంటేషన్ ల్యాబ్ లను గురించి నన్నయ అధ్యాపకులకు వివరించారు. ఇంజనీరింగ్ కాలేజ్ వసతులు, వనరులు, ల్యాబ్స్ పనితీరు వంటివి తెలియజేసారు. పరిశీలన అనంతరం నన్నయ యూనివర్సిటీలో వీసీ పద్మరాజును కలిసిన విభాగాధిపతులకు వీసీ పలు సూచనలు అందజేసారు. క్లస్టర్ యూనివర్సిటీ సహాయ సహకరాలతో నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాలేజ్ ని అభివృద్ధి చేసే మార్గాలను తెలియజేసారు. ఇంజనీరింగ్ విభాగ ల్యాబ్స్ ను డెవలప్ చేసి విద్యార్థులకు పూర్తి స్థాయిలో విజ్ఞానాన్ని అందించాలని దానికి తగిన ప్రణాళికలను సిద్ధం చేయాలని ప్రిన్సిపాల్ డా.పి.వెంకటేశ్వరరావుకు సూచించారు.









# క్యాంపస్ పర్యావరణం

చిత్రాలు : ఎస్.వెంకటరమణ
సివిల్ ఇంజనీరింగ్ విద్యార్థి, ఫైనల్ ఇయర్





చిత్రాలు :
- జి.వర్మ,సి.సి.జోసెఫ్
సైకాలజీ పూర్వ విద్యార్థి

# ఫిజిక్స్ టీచర్స్ అసోసియేషన్‌తో నన్నయ ఎంవోయు

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ డిపార్ట్మెంట్ ఆఫ్ ఫిజిక్స్ మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ ఆర్.సి 11 ఏపి చాప్టర్ కు మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. సోమవారం యూనివర్సిటీ సెమినార్ హాల్ లో ఫిజిక్స్ విభాగం ఆధ్వర్యం ఎక్స్‌ప్లోరింగ్ ది సినర్జీ: ఫిజిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అనే అంశంపై అతిథి ఉపన్యాసం మరియు ఎం.వో.యు కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వీసీ ఆచార్య కె.పద్మరాజు, రిసోర్స్ పర్సన్‌గా ఐ.ఎ.పి.టి,ఆర్.సి-11 సెక్రటరీ ఆచార్య జి.సహాయ భాస్కరన్ హాజరై జ్యోతిప్రజ్వల చేసి ప్రారంభించారు. ఎంవోయు పత్రాలపై అధికారులు సంతకాలు చేసి పత్రాలను మార్చుకున్నారు. ఈ సందర్భంగా వీసీ ఆచార్య కె. పద్మరాజు మాట్లాడుతూ ఇంజనీరింగ్ కు మూలం ఫిజిక్స్ అని, ఫిజిక్స్ లోని మూలాలను అన్వేషిస్తే శాస్త్రవేత్తల కృషి అర్థమవుతుందన్నారు. ప్రభుత్వాలు కూడా ఆయా విభాగాల్లో ప్రత్యేక శ్రద్ధ చూపించే విధంగా విద్యార్థులకు అవకాశాలను కల్పిస్తుందన్నారు. విద్యార్థులంతా ఫిజిక్స్ పై పట్టుసాధిస్తే భవిష్యత్ లో మంచి అవకాశాలు ఉంటాయన్నారు. అలాగే భారతదేశం విద్యలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందించడానికి నన్నయ



యూనివర్సిటీ ఫిజిక్స్ విభాగం మరియు ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ ఫిజిక్స్ టీచర్స్ మధ్య ఎంవోయు కుదుర్చుకున్నామన్నారు. ఈ ఒప్పందం ద్వారా వివిధ ఉమ్మడి కార్యకలాపాలు, విద్యార్థులు మరియు ప్రజలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, ఫిజిక్స్ లో జాతీయ స్థాయి పరీక్షలను ప్రోత్సహించడం, ఆంధ్రప్రదేశ్‌లోని పాఠశాలలు మరియు కళాశాలల్లో ఫిజిక్స్/సైన్స్ ఉపాధ్యాయుల మధ్య ఉపాధ్యాయుల అభివృద్ధి కార్యకలాపాలు మరియు శిక్షణా కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడ, అకడమిక్ ఎక్స్ఛేంజ్ ప్రోగ్రామ్స్ వంటివి నిర్వహించేందుకు అవకాశం ఉంటుందన్నారు. రిసోర్స్ పర్సన్ ఆచార్య జి.సహాయ భాస్కరన్ మాట్లాడుతూ ఎక్స్‌ప్లోరింగ్ ది సినర్జీ: ఫిజిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ పరిచయంతో సహా వివిధ అంశాలను గురించి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా తెలియజేసారు. డేటా మేనేజ్‌మెంట్‌లో మాగ్నెటిక్ మరియు ఆప్టికల్ స్టోరేజ్ యొక్క ప్రాముఖ్యతతో పాటు డిజిటలైజేషన్ వెనుక ఉన్న ఫిజిక్స్ యొక్క భావనలు వివరించారు. డిజిటల్ చిత్రాలలో రంగుల భౌతికశాస్త్రం అన్వేషించబడుతుందని, తర్వాత వివిధ ప్రదర్శన పరికరాలు మరియు నెట్‌వర్కింగ్ యొక్క ప్రాథమికాలను పరిశీలించడం జరుగుతుందని తెలియజేసారు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో ఇటీవల ఎంతో పురోగతి సాధించామని తెలియజేసారు. తరువాత అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య పి.సురేష్ వర్మ, సభాధ్యక్షులు మరియు సైన్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పి.విజయనిర్మల, ప్రోగ్రామ్ కన్వీనర్ మరియు ఫిజిక్స్ కోర్స్ కోఆర్డినేటర్ డా.ఎస్.రాజ్యలక్ష్మి, ఆచార్య వై.శ్రీనివాస రావు, డా.కె.రమణేశ్వరి, డాక్టర్ పి వెంకటేశ్వరరావు, డా.ఎన్.ఉదయభాస్కర్, విభాగాధ్యాపకులు డా.వై. సుష్మ ప్రియ, వి.రాజశేఖర్, బి.వి.వంశీ కృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.




## విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికి ప్రోత్సాహం

నిరుపేద, విభిన్న ప్రతిభావంతుల అభ్యున్నతికి ప్రోత్సాహం అందించాలని, వారి హక్కుల సాధన కోసం అవగాహన కల్పించాల్సిన బాధ్యత యువతపై ఉందని నన్నయ యూనివర్సిటీ వీసీ కె.పద్మరాజు తెలిపారు. శుక్రవారం వాకలపూడి ఉమా ఎడ్యుకేషనల్ అండ్ టెక్నికల్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్పి రెడ్డి ఆధ్వర్యంలో అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ లిమిటెడ్ సహకారంతో 50 మందికి మూడు చక్రాల సైకిళ్ళు, కృత్రిమ పరికరాలను పంపిణీ చేశారు. జిల్లా దివ్యాంగుల పునరావాస కేంద్రం ద్వారా దివ్యాంగులకు ఎన్నో పునరావాస సహాయ కార్యక్రమాలను ఉమా వికాసకేంద్రం అందిస్తూండడం అభినందనీయమని వీసీ తెలిపారు. అపెక్స్ ఫ్రోజెన్ ఫుడ్స్ నిర్వాహకులకు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్పి రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ఏవో కె.నారాయణరెడ్డి,ఎస్.ఏ. నాయుడు, ప్రిన్సిపాల్ డా.ఎం.కమలకుమారి పాల్గొన్నారు.

# కార్గిల్ విజయదివస్

(జూలై 26)







'కార్గిల్ విజయ్ దివస్' ను ప్రతి ఏట జూలై 26న జరుపుకుంటాం. భారత సైనికుల వీరోచిత పోరాటానికి కార్గిల్ యుద్ధం ఒక ప్రతీకగా నిలిచింది. యుద్ధం జరిగే నేటికీ 23 సంవత్సరాలు గడుస్తున్నా ఆనాటి సైనికులు చూపిన ధైర్యసాహసాలు గురించి నేటికీ కథలుగా చెప్పు కుంటున్నాం.

కాశ్మీర్‌లో వేర్పాటువాదుల కార్యకలాపాలు మన దేశానికి భంగం కలిగిస్తుండడంతో వాటిని అడ్డుకునేందుకు 'లాహోర్ డిక్లరేషన్' పై భారత్,పాక్ దేశాలు 1999 ఫిబ్రవరిలో సంతకాలు చేశాయి. అయితే ఈ డిక్లరేషన్ కి పాకిస్తాన్ విలువ ఇవ్వకుండా ఆ దేశ సైన్యంలోని కొంతమంది టెర్రరిస్టులతో చేతులు కలిపి కార్గిల్ లోని టైగర్ హిల్స్ ప్రాంతాన్ని ఆక్రమించుకొని జూన్ 29 నుండి శిబిరాలు నిర్మించుకొని భారతదేశంపై దాడులు చేయాలని కుట్ర పన్నారు. ఆ దాడులను తిప్పుకొట్టేందుకు భారత్ తిరిగి దాడులు ప్రారంభించడంతో 1999 మే 8 న యుద్ధం ప్రారంభమైంది. లడక్,కాశ్మీర్ మధ్య సంబంధాలు తెంచివేసి సియాచిన్,గ్లేషియార్ లను ఆక్రమించుకోవాలని పాక్ కుట్ర. ఇది ఇలాగే జరిగివుంటే మనకు కాశ్మీర్ దక్కేది కాదు. కానీ భారత సైన్యం ఆ పరిస్థితి రానివ్వలేదు. 'ఆపరేషన్ విజయ్' పేరుతో అత్యంత ప్రతికూల పరిస్థితుల మధ్య,కొండల పైనుంచి పాకిస్తాన్ సైనికులు దాడి చేస్తున్న, గడ్డకట్టే మంచులో కూడా పాకిస్తాన్ సైన్యాన్ని ఎదుర్కొని జూలై 4న టైగర్ హిల్స్ ప్రాంతాన్ని తిరిగి మన సైనికులు స్వాధీనం చేసుకున్నారు. ఈ యుద్ధంలో మనదేశ సైనికులు చూపిన అపార ప్రతిభాపాటవాలు దేశ ప్రజలకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచాయి. సరిహద్దు నియంత్రణ రేఖ (ఎల్‌ఓసి)ని దాటవద్దనే ఆదేశాలు పాటిస్తూనే శత్రువులపై గగనతలం నుండి దాడులు చేసి ఉక్కిరిబిక్కిరి చేసింది భారత వాయుసేన.

పాకిస్తాన్ ఆక్రమించిన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. దీంతో పాకిస్తాన్ వెనక్కి తగ్గింది. చివరికి పాకిస్థాన్ లొంగిపోవడంతో దాదాపు 60 రోజులు పాటు జరిగిన ఈ కార్గిల్ యుద్ధం 1999 జూలై 26న ముగిసింది. యుద్ధం చేయడానికి తగిన సమయం లేకపోయినా పాకిస్తాన్ సైన్యం ఉగ్రవాదులతో కలిసి దాడులు చేస్తున్న, పరిస్థితులు సహకరించకపోయినా కూడా అన్నింటినీ తట్టుకొని నిలబడి భారతదేశానికి ఈ యుద్ధంలో విజయం సాధించిపెట్టారు మన సైనికులు. అందుకే యుద్ధం గెలిచిన జూలై 26వ తేదీని ప్రతి సంవత్సరం కార్గిల్ విజయ్ దివాస్ గా జరుపుకుంటున్నాం. ఇది మన దేశం సాధించిన అద్భుత విజయం. అందుకే ఈరోజు మనం గర్వంగా శుభాకాంక్షలు తెలియజేసుకోవాలి. మన దేశ పరాక్రమం ప్రపంచ దేశాలకు తెలియజేసిన జూలై 26న ప్రతి సంవత్సరం న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే కార్గిల్ విజయ్ దివాస్ వేడుకల్లో దేశ ప్రధాని పాల్గొని యుద్ధంలో వీరోచితంగా పోరాడి అమరులైన సైనికులకు నివాళులు అర్పిస్తుండడం జరుగుతుంది. కార్గిల్ యుద్ధంలో పాల్గొని దేశానికి విజయం సాధించిపెట్టి అమరులైన ప్రతి ఒక్క సైనికునికి భారతదేశం ఎంతగానో రుణపడి ఉంటుంది.

**- బి.సుశాంత్ కుమార్**

## అంతర్జాతీయ సెమినార్ బ్రోచర్ ఆవిష్కరించిన వీసీ పద్మరాజు




అంతర్జాతీయ సెమినార్ బ్రోచర్ ను ఆవిష్కరిస్తున్న వీసీ పద్మరాజు

ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో నవంబర్ 29, 30 తేదీలలో ఎస్.సి.ఆర్.ఎ (సొసైటి ఫర్ కమ్యూనిటి రిసెర్చ్ ఇన్ ఎక్షన్) -యు.ఎస్.ఎ ఆధ్వర్యంలో స్పృహ సైకాలజీ అలుమ్ని అసోసియేషన్, రోటరీ డిస్ట్రిక్ట్ 3020 మరియు డిపార్టమెంట్ ఆఫ్ సైకాలజీ సంయుక్త సహకారంతో అంతర్జాతీయ సెమినార్ ను నిర్వహిస్తున్నారని వీసీ ఆచార్య కె.పద్మరాజు తెలిపారు. యూనివర్సిటీలో దీనికి సంబంధించిన బ్రోచర్ ను వీసీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ "గ్లోబల్ పీస్ అండ్ హెల్త్ మ్యాగ్జిమైజేషన్ - ఎ కమ్యూనిటీ పెరస్పెక్టివ్" అనే అంశంపై అంతర్జాతీయ సెమినార్ ను నిర్వహిస్తున్నారని తెలిపారు. విశ్వశాంతికి వ్యక్తిగత, సామాజిక, ఆరోగ్యకర జీవన విధానానికి కమ్యూనిటీ సైకాలజీ ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. విద్యావేత్తలు, ప్రముఖులు, ఎన్జీఓలు పూర్తి సహాయ సహకారాలను అందించి అంతర్జాతీయ సెమినార్ ను విజయవంతం చేయాలని వీసీ సూచించారు. సెమినార్ నిర్వహణకు కృషి చేస్తున్న స్పృహ అలుమ్ని ప్రెసిడెంట్ & రీజినల్ కోఆర్డినేటర్ SCRA (ఆసియా) సుంకర నాగేంద్ర కిషోర్‌ను వీసీ అభినందించారు. నాగేంద్రకిషోర్ ఆగస్టు 3 నుండి 5 వరకు వాషింగ్టన్ డిసి అమెరికాలో జరిగే APA (అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్) కు స్పోర్ట్స్ / కమ్యూనిటీ సైకాలజిస్ట్ మరియు రొటేరియన్‌గా స్పృహకు ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రతినిధిగా హాజరవుతున్నారని తెలియజేసారు. అలాగే వివిధ జాతీయ అంతర్జాతీయ సెమినార్లు, వర్క్ షాప్ లు మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైకాలజీతో కలిసి నిర్వహించిన పది కంటే ఎక్కువ వెబ్‌నార్ల వివరాలను వర్ణిస్తూ స్పృహ సైకాలజీ పూర్వ విద్యార్థుల సంఘం రూపొందించిన బుక్‌లెట్ ప్రథమ సంకలనాన్ని వీసీ విడుదల చేసారు. ఈ కార్యక్రమంలో సైకాలజీ విభాగాధ్యాపకులు డా.పి.రాజశేఖర్, డా.ఎన్.వి.వి.ఎస్.నారాయణ, డా.సి.హెచ్.భవాని, సుంకరనాగేంద్రకిషోర్ పాల్గొన్నారు.



డా.పి.రామచంద్రరావు,
(ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రాజమండ్రి )



డా.పి. మానేంద్ర, (ప్రిన్సిపాల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుట్టాయిగూడెం )

## ఉపకులపతి ఆచార్య కె.పద్మరాజుకు శుభాకాంక్షలు తెల్పిన ప్రముఖులు



డా.సి.హెచ్. ఫణి కుమార్
ప్రిన్సిపాల్ ఆదిత్య డిగ్రీ కళాశాల రాజమండ్రి



ఆర్. డేవిడ్ సంజయ్
ప్రిన్సిపల్ కన్సల్టెంట్ &రే డిజైన్ & డెవలప్‌మెంట్ కన్సల్టెంట్



భరత్ రెడ్డి
రీజినల్ హెడ్ సేల్స్ ఫర్ గవర్నమెంట్ అండ్ ఇన్స్టిట్యూషనల్ బ్యాంకింగ్, ఐసిఐసిఐ బ్యాంక్ రాజమండ్రి జోన్

ప్రచురణ : మీడియా సెల్, ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం-రాజమహేంద్రవరం, ఈమెయిల్ :- nannayavani@aknu.edu.in